తమిళనాడులో సిపిఎం విస్తృత ప్రచారం

చెన్నై : తమిళనాడులో సిపిఎం, ఇండియా వేదిక అభ్యర్థుల విజయం కోసం విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. సెంట్రల్ చెన్నై నియోజకవర్గంలోని పురసవల్కంలో జరిగిన ఎన్నికల సభలో సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మాట్లాడారు. దయానిధి మారన్‌ను మరోసారి ఎన్నుకోవాలని కోరారు. ఇండియా వేదిక, సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని పిలుపునిచ్చారు.

మధురైలో సిపిఎం అభ్యర్థి వెంకటేశన్‌ను గెలిపించాలని కోరుతూ ప్రముఖ సినీనటుడు, మక్కల్ నీది మయ్యం పార్టీ అధినేత కమల్‌హాసన్ విస్తృత ప్రచారం నిర్వహించారు.

మహారాష్ట్ర ప్రతిష్టను పునరుద్ధరించడానికి
ఎంవిఎ, ఇండియా ఫోరమ్‌లను గెలిపించండి

- **తుషార్‌గాంధీ, జావెద్ ఆనంద్, తీస్తా సెతల్వాద్, స్వరా భాస్కర్‌సహా పలువురు ప్రముఖుల బహిరంగ లేఖ**

ముంబయి : మసకబారిన మహారాష్ట్ర ప్రతిష్టను పునరుద్ధరించడానికి మహా వికాస్ అగాధి (ఎంవిఎ), ఇండియా వేదికను గెలిపించాలని రాష్ట్ర ప్రజలకు 33 మంది ప్రముఖులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బహిరంగ లేఖ రాశారు. ఏక్‌నాథ్ షిండే, దేవేంద్ర ఫడ్నవీస్, అజిత్ పవార్ అధికార దాహంతో ఉన్న అవకాశవాదు లుగా విమర్శించారు. అధికారం కోసం వీరు ఎవరైనైనా విడిచిపెట్టగలరని, ఎవరితోనైనా కలవగలరని పేర్కొన్నారు. 'ఒకప్పుడు, మహారాష్ట్ర ప్రగతిశీల విలువల ఆధారిత రాజకీయాలకు చిహ్నంగా నిలిచింది, దేశంలోనే ముందుగా ఆలోచించే రాష్ట్రంగా ఉండేది. తుకారామ్, శివాజీ, జ్యోతిబాఫూలే, అంబేద్కర్ తదితర ప్రముఖుల వారసత్వం, త్యాగాలు గర్వకారణం. అందువల్లే మహారాష్ట్ర సామాజిక-రాజకీయాలు, ఆర్థిక. సాంస్కృతిక రంగంల్లో ఒక జాతీయ ప్రమాణంగా, ఒక వెలుగురేఖగా తన హోదాను కొనసాగించింది' అని గుర్తు చేశారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న మూడు పార్టీల కారణంగా మహారాష్ట్ర ప్రతిష్ట మసకబారిందని విమర్శించారు. అధికారంలో ఉన్న కూటమి అనైతిక కూటమి మాత్రమే కాదని, మోడీ, అమిత్ షాల కీలుబొమ్మ కూటమి అని పేర్కొన్నారు. బెదిరింపులు, ప్రలోభాలు కారణంగా రాష్ట్రంలో రెండు పార్టీలు (శివసేన, ఎన్‌సిపి) విచ్ఛినమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీలు అధికారం కోసం పోటీ పడటం సహజమని, ఈ పోటీ రాజ్యాంగం, ప్రజాస్వామం నిబంధనలకు కట్టుబడి ఉండాలని సూచించారు. త్వరలో జరిగే లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు మనస్సాక్షిని పాటిస్తూ, బాధ్యతగా ఓటువేయాలని కోరారు. తాము ఏ రాజకీయ పార్టీకి చెందని వారమని, ప్రజాస్వామ్య నిబంధనలను గట్టిగా సమర్థిస్తున్నామని లేఖపై సంతకం చేసిన వారు తెలిపారు. సంతకం చేసిన వారిలో జిజి పరిఖ్, రావుసాహెబ్ కసాబ్, తుషార్ గాంధీ, రామ్ పునియాని, శ్యామ్‌దాదా గైక్వాడ్, తీస్తా సెతల్వాద్, ఉత్తమ్ కాంబ్లే, బిజి కోల్సే పాటిల్, సురేష్ ఖోప్డే, మేఘా పన్సారే, ఆనంద్ పట్వర్ధన్, జావెద్ ఆనంద్, ఇర్ఫాన్ ఇంజనీర్, డాల్ఫీ డిసౌజా, ఎంఎ ఖలీద్, నిరంజన్ తక్లే, శంభాజీ భగత్, డాక్టర్ సురేష్ ఖైర్నర్, జ్ఞానేష్ మహారావ్, అన్వర్ రాజన్, నందకుమార్ పాటిల్, ఉల్కా మహాజన్, అసిమ్ సరోదే, సంజయ్ ఎంజి, వర్ష్ దేశ్‌పాండే, డాక్టర్ సలీం ఖాన్, నూరుద్దీన్ నాయక్, సయీద్ ఖాన్, స్వరా భాస్కర్, ఫిరోజ్ మితిబోర్వాలా, శరద్ కదమ్, విశాల్ హివాలే, గుడ్డి ఎస్ఎల్ ఉన్నారు.

శిరోముండనం కేసు తీర్పు 16కు వాయిదా

ప్రజాశక్తి-రామచంద్రపురం

రాష్ట్రంలో సంచలనం సష్టించిన వెంకటాయపాలెం దళితుల శిరోముండనం కేసు విచారణ 16కు వాయిదా పడింది. ఈ కేసులో విచారణ ఇప్పటికే పూర్తయిన సందర్భంగా ఈనెల 12న తుది తీర్పు వెలువరిస్తామని విశాఖలోని ఎస్‌సి, ఎస్‌టి ప్రత్యేక న్యాయస్థానం ఇటీవల వెల్లడించింది. 28 ఏళ్లగా దళితులు ఈ కేసులో న్యాయం కోసం ఎదురుచూస్తున్న నేపథ్యంలో శుక్రవారం తీర్పు వెలువడుతుందని ఎదురు చూశారు. అయితే ప్రత్యేక న్యాయస్థానం జడ్జి శుక్రవారం సెలవుపై వెళ్లడంతో ఈ కేసును వాయిదా వేశారు.

ఇజ్రాయిల్, ఇరాన్‌లకు ప్రయాణం వద్దు

- **పౌరులకు కేంద్ర విదేశాంగ శాఖ విజ్ఞప్తి**

న్యూఢిల్లీ : ఇజ్రాయిల్, ఇరాన్‌లలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా మళ్లీ నోటీసులు జారీ చేసేవరకూ ఆయా దేశాలకు ప్రయాణం చేయవద్దని పౌరులకు కేంద్ర విదేశాంగ శాఖ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఒక అత్యవసర సర్యులర్‌ను శుక్రవారం విడుదల చేసింది. 'ఈ ప్రాంతంలో ప్రస్తుతం ఉన్న పరిస్థితుల దృష్ట్యా తదుపరి నోటీసు విడుదల చేసేవరకూ భారతీయులందరూ ఇజ్రాయిల్, ఇరాన్‌కు వెళ్లవద్దని సూచిస్తున్నాం' అని విదేశాంగ శాఖ తెలిపింది. ప్రస్తుతం ఇజ్రాయిల్, ఇరాన్‌లో నివసిస్తున్న భారతీయులు అక్కడ రాయబార కార్యాలయాల్లో తమ పేర్లు నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేసింది. ఈ రెండు దేశాల్లో ఉంటున్న భారతీయులు తమ భద్రతపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని కూడా కేంద్ర విదేశాంగ శాఖ కోరింది.

Union Bank of India (ఆంధ్రా Andhra కార్పొరేషన్ Corporation)

బెంజ్‌సర్కిల్ బ్రాంచ్,
సితార టవర్స్, ఎన్‌సివియన్ కాలనీ, బెంజ్‌సర్కిల్,
విజయవాడ-520010, సెల్ నెం.9326716091
Email:ubin0816904@unionbankofindia.bank

ఇ-వేలం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం ఆస్తుల అమ్మకపు ప్రకటన, స్థిరాస్తుల అమ్మకమునకు సంబంధించి సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 (6) ప్రకారం.

ఇందు మూలముగా సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా ఋణగ్రహీతలకు మరియు హామీదారులకు ఈ దిగువ ఉదహరించిన స్థిరాస్తిని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బెంజ్‌సర్కిల్ శాఖ వారు స్వాధీనం చేసుకున్నారు. మీరు బ్యాంకుకు బకాయి పడిన సొమ్ము మరియు వడ్డీ, కాంట్రాక్టెడ్ రేటు ప్రకారం ఇతర ఖర్చులతో కూడిన బకాయి చెల్లించనందున అధీకృత అధికారి ఇ-వేలం ద్వారా ఆస్తిని అమ్ముటకు నిర్ణయించడమైనది. "ఆస్తి ఎక్కడ ఎలా ఉన్నదో " మరియు "అక్కడ అలానే " అనే పద్ధతిలో అమ్ముబడును. ది.14.05.2024 రూ.26,76,400.67 పైగా (రూ. ఇరవై ఆరు లక్షల డెబ్భై ఆరు వేల నాలుగు వందల అరవై ఏడు పైసలు మాత్రమే) రికవరీ కోసం 02.03.2023 నాటికి కాంట్రాక్ట్ రేటు మరియు ఇతర ఖర్చులతో పాటు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బెంజ్‌సర్కిల్ బ్రాంచ్‌కి ఈ క్రింది ఋణగ్రహీతలు మరియు హామీదారుల నుండి చెల్లించాల్సి ఉంటుంది.

ఋణగ్రహీత మరియు హామీదారుల పేర్లు మరియు చిరునామా : (1) కొప్పుల హారిక (దరఖాస్తుదారు), తండ్రి వెంకట రత్నం, 1-10-22/బి, ఎస్ 101, రిషివిల్లా అపార్ట్‌మెంట్స్, నజీర్‌పేట, సత్యసాయి నగర్, తెనాలి, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522201. **(2) కొప్పుల వెంకటరత్నం (కొప్పుల) -దరఖాస్తుదారు),** తండ్రి వెంకటరావు, 1-10-22/బి, ఎస్ 101, రిషివిల్లా అపార్ట్‌మెంట్స్, నజీర్‌పేట, సత్యసాయి నగర్, తెనాలి, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522201. **(3) రాజపుత్ర మహేంద్ర కార్తీక్ సింగ్ (సహ-దరఖాస్తుదారు/గ్యారంటర్),** తండ్రి నాగేంద్ర బాబు, ఫ్లాట్ నం:ని 1, 3వ అంతస్తు, శ్రీ పద్మజ టవర్స్, ఎమ్‌పి దాస్ స్ట్రీట్, క్రాంబే రోడ్, స్వాతి థియేటర్ పక్కన, భవానీపురం, విజయవాడ-12.

రూ. 26,76,400.67 పైగా (రూ. ఇరవై ఆరు లక్షల డెబ్భై ఆరు వేల నాలుగు వందల అరవై ఏడు పైసలు మాత్రమే) **ది. 02.03.2023** నాటికి — **రిజర్వుధర:రూ.12,10,000/-** — **ఈఎమ్‌డి : 1,21,000/-**

స్థిరాస్తి వివరములు

షెడ్యూల్ ఎ : మొత్తం 517 చ.గ.ల విస్తీర్ణంలో 31.00 చ.గ.లు లేదా 25.92 చ.మీ.లు, లేదా 432.279 చ.మీ.లు, డి.నెం.76-8/9-12జి ని కలిగి ఉన్న ఆర్‌ఎస్ నెం.72/2 లో నిర్మించిన ఎమ్‌పీ దాస్ స్ట్రీట్, భవానీపురం, విజయవాడ పద్ద సబ్ రిజిస్ట్రార్ గాంధీనగర్, విజయవాడ జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయం, కృష్ణా జిల్లా పరిధిలో ఉంది, దీనికి సరిహద్దులు: **తూర్పు:** పిసిపాటి శ్రీమన్నారాయణ ఆస్తి 55.10 అ.ల, **దక్షిణం:** 30 అ.ల వెడల్పు గల ఎమ్‌పి దాస్ వీధి @ మున్సిపల్ రోడ్ 82.08 అ.ల, **పడమర:** క్రాంబే రోడ్ @ మున్సిపల్ రోడ్ 56.10 అ.ల, **ఉత్తరం:** ఎస్‌కే.అలీ సాహెబ్ 82.08 అ.ల. ఈ నాలుగు సరిహద్దుల మధ్య 517 చ.గ.ల విస్తీర్ణం లేదా 432.2798 చ.మీ.ల సైట్‌లో ఉమ్మడి అవిభక్త 31.00 చ.గ.లు లేదా 25.92 చ.మీ.లు.

షెడ్యూల్ బి : పైన పేర్కొన్న షెడ్యూల్ ఎ ఆర్‌సిసి రూఫ్డ్ అపార్ట్‌మెంట్‌లో ఆఫీస్ రూమ్ మరియు స్టోర్ రూమ్‌లు "శ్రీ పద్మజ టవర్స్" పేరుతో మరియు శైలిలో నిర్మించబడ్డాయి, దీనిలో గ్రౌండ్ ఫ్లోర్, శ్రీ రాజపుత్ర మహేంద్ర కార్తీక్ సింగ్ చెందిన ఆస్తి తండ్రి నాగేంద్ర బాబు వైడ్ Regd సేల్ డీడ్ నెం.2604/20007 తేదీ: 21.03.2007, ఎస్ఆర్ఓ. జిల్లా రిజిస్ట్రార్ విజయవాడ సరిహద్దులుగా ఉంది: **తూర్పు:** ఎగ్జిక్యూటెంట్ కార్ పార్కింగ్ ఆస్తి మరియు పాత్‌వే సైట్, **దక్షిణం:** దుకాణం మరియు కెఆర్ లింగప్రసాద్ దుకాణాల మధ్య ఉమ్మడి గోడ సునీత మరియు వి.సరస్వతి, **పడమర:** కార్యనిర్వాహకుడి ఆస్తి, ఉత్తరం: ఎగ్జిక్యూటెంట్ ఆస్తి మరియు పాత్‌వే సైట్. పైన పేర్కొన్న నాలుగు సరిహద్దుల మధ్య 271 చ.అ.ల పునాది విస్తీర్ణం, దాని అన్ని సౌలభ్యం హక్కులతో.

ఆస్తి అమ్మకం యొక్క నియమ నిబంధనల కొరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్ సైట్ www.unionbankofindia.co.in and https://www.ibapi.in నందు చూడగలరు. అధీకృత అధికారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు. ఆసక్తి గల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం అధీకృత అధికారి/ చీఫ్ మేనేజర్ గారిని సంప్రదించగలరు. ఫోన్ నెం.9326716091, బ్రాంచ్ మెయిల్ ఐడి : ubin0816904@unionbankofindia.bank నందు చూడగలరు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 లోని రూలు 8(6)/రూలు 9(1) అనుసరించి చట్టబద్ధమైన 30 రోజుల అమ్మకం నోటీసు చెల్లించవలసిన బకాయిలను చెల్లించని సందర్భంలో పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకము నిర్వహణ గురించి సదరు ఋణం తీసుకున్న ఋణగ్రహీతలు మరియు హామీదారులకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని 8(6) క్రింద దీనిని నోటీసుగా పరిగణించవలెను.

తేది : 10.04.2024 — **సం/- అధీకృత అధికారి**
ప్రదేశం : విజయవాడ — **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

హెచ్‌ఎఎల్‌కు రక్షణ శాఖ రూ.65 వేల కోట్ల టెండర్

ఢిల్లీ : హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్‌ఎఎల్)కు కేంద్ర రక్షణ శాఖ సుమారు రూ.65,000 కోట్ల ఖరీదైన టెండర్ ఇచ్చింది. ఈ టెండర్ మేడ్-ఇన్-ఇండియా 97 ఎల్‌సిఎ మార్క్ 1ఎ ఫైటర్ విమానాల కోసం ఇచ్చింది. ఇది స్వదేశీ మిలటరీ హార్డ్‌వేర్ కోసం భారత ప్రభుత్వం ఇప్పటివరకు ఇచ్చిన అతిపెద్ద ఆర్డర్ కావడం గమనార్హం. టెండర్ జారీ చేసిన అనంతరం రక్షణ శాఖ తమ నిర్ణయాన్ని వెల్లడించేందుకు మూడు నెలల గడువు ఇచ్చింది. ఈ టెండర్‌ను హెచ్‌ఎఎల్ చేపడితే భారత వైమానిక దళంలోని మిగ్ 21, మిగ్23, మిగ్27 విమానాల స్థానంలో కొత్త ఫైటర్ విమానాలు భర్తీ కానున్నాయి.

ఫ్యామిలీ స్పాన్సర్ వీసా జారీని కఠినతరం చేసిన యుకె

లండన్ : బ్రిటన్‌కు విదేశీ వలసలను తగ్గించాలనే ప్రణాళికల్లో భాగంగా ప్రధాని రిషి సునాక్ ప్రభుత్వం షాకింగ్ నిర్ణయం తీసుకుంది. ఫ్యామిలీ మెంబర్ వీసాను స్పాన్సర్ చేయడానికి అవసరమైన కనిష్ఠ ఆదాయ పరిమితిని ఏకంగా 55 శాతం మేర పెంచింది. ప్రస్తుత ఆదాయ పరిమితి 18,600 పౌండ్లుగా ఉండగా, దానిని 29,000 పౌండ్‌లకు చేర్చుతూ గురువారం నిర్ణయం తీసుకుంది. ఈ సవరణ తక్షణమే అమల్లోకి వస్తుందని ప్రకటించింది. ఇక వచ్చే ఏడాది ఈ పరిమితి 38,700 పౌండ్‌లకు చేరుతుందని, సంవత్సరం ఆరంభం నుంచే నూతన ఆదాయ పరిమితి ఆచరణలోకి వస్తుందని, యుకె ప్రభుత్వం వివరించింది.

మద్యాన్ని ముందే దాచేశారా..?

- **తెరిచిన రెండుమూడు గంటల్లోనే నోస్టాక్ బోర్డులు**
- **అధికార పార్టీపై వెల్లువెత్తుతున్న విమర్శలు**
- **అమ్మకాలపై దృష్టి సారించిన ఎన్నికల కమిషన్**

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు అధికార పార్టీ తనకున్న అన్ని దారులనూ వెతుక్కుంటుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా మద్యం షాపుల్లో మద్యాన్ని ముందుగానే దాచేసినట్టు వార్తలు వినిపిస్తున్నాయి. షాపులను తెరిచిన గంటల వ్యవధుల్లోనే నోస్టాక్ బోర్డులు పెట్టడం తో మందుబాబులు విస్తుపోతున్నారు. రానున్న కాలంలో మందు ఎన్నికల్లో ప్రధాన పాత్ర పోషించనుంది. ఈ మేరకు అధికారపార్టీ మందును ముందుగానే బ్లాక్ చేసిందనే విమర్శలు వినిపిస్తున్నాయి.

మరోపక్క సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ నిబంధనలను కఠినతరం చేసింది. ఒకపక్క పోలీసుల ద్వారా ఎక్కడికక్కడ విస్తృతంగా తనిఖీలు చేయిస్తుండగా మరో వైపు మద్యం విక్రయాల నియంత్రణపై దృష్టి సారించింది. ఎన్నికల్లో ప్రలోభాలను దృష్టిలో ఉంచుకుని ఆయా పార్టీలు మద్యం ఏరులై పారించే అవకాశం ఉందన్న సమాచారంతో విక్రయాలపై నిరంతరం నిఘా ఏర్పాటు చేసింది. ఇదిలా ఉండగా పెద్ద ఎత్తున ప్రలోభాలకు గురి చేసేందుకు ముందస్తుగానే మద్యాన్ని దాచి పెట్టారని విపక్షాలు అధికార పార్టీపై పెద్ద ఎత్తున ఆరోపణలు చేస్తున్నాయి.

ఉమ్మడి జిల్లాలో 382 మద్యం షాపులు, 43 బార్లు, వాక్ ఇన్ లిక్కర్ స్టోర్లు ఉన్నాయి. వీటి ద్వారా సాధారణ రోజుల్లో దాదాపు రూ.6 కోట్లు విక్రయాలు జరుగుతున్నాయి. ప్రత్యేక సందర్భాలు, పండుగల రోజుల్లో రోజువారీ అమ్మకాలు రూ.10 నుంచి 16 కోట్ల దాటుతోంది. అయితే ప్రతి సంవత్సరం 20 శాతం చొప్పున ఐదేళ్లలో మద్యపాన నిషేధాన్ని పూర్తిస్థాయిలో అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటన చేసినా క్షేత్రస్థాయిలో మద్యం అమ్మకాలు మరింత పెరిగాయి.

గతేడాది అమ్మకాలు ప్రకారమే

ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఎన్నికల కమిషన్ మద్యం విక్రయాలపై నిఘా పెట్టింది. గత ఎడాది ఇదే సీజన్లో రోజువారీ అమ్మకాలపై 10 శాతం మించకూడ దని ఎన్నికల సంఘం ఆదేశించింది. అమ్మకాల పరిమితి గనుక దాటితే ఖచ్చితమైన వివరణ ఇవ్వాలని షరతు పెట్టింది. దీంతో గత పది రోజులుగా ప్రభుత్వ మద్యం దుకాణాల్లో అమ్మకాలు సాధారణ రీతిలోనే సాగుతున్నాయి. గత ఏడాది ఇదే రోజున జరిగిన అమ్మకాల వివరాల ఆధారంగా ప్రస్తుతం విక్రయాలు జరపాలని ఆదేశించిన నేపథ్యంలో టార్గెట్ పూర్తయిన వెంటనే సమయానకంటే ముందుగానే సిబ్బంది దుకాణాలను మూసివేస్తున్నారు. ఉదయం 11 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు అమ్మకాలు జరపాల్సి ఉంది. ఒకవేళ మధ్యాహ్నంకే టార్గెట్ పూర్తయితే వెంటనే అమ్మకాలు నిలిపివేస్తున్నారు.

ప్రలోభపెట్టే యత్నాలు

ఎన్నికల్లో ప్రలోభాలకు ఆయా పార్టీలు పెద్ద పీట వేస్తున్నాయి. దీనిలో భాగంగా ప్రధానంగా మద్యం పంపిణీ ఎక్కువగా ఉంటుంది. పలు ప్రాంతాల్లో ఇప్పటికే అధికార పార్టీ నేతలు భారీగా మద్యాన్ని దాచి ఉంచినట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందు కోసం కొందరు అధికారులు సహకరిస్తున్నట్లుగా విపక్షాలు విమర్శిస్తున్నాయి. ఎన్నికల సమయం దగ్గర పడిన తర్వాత మద్యం ఏరులై పారించేందుకు అధికార పార్టీ కయుక్తులు పన్నుతుందని ఎన్నికల సంఘం అధికారులు విస్తతంగా తనిఖీలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాయి.

బెల్ట్ లో విచ్చలవిడిగా అమ్మకాలు

జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా పెరిగిపోయాయి. ఒక్కో గ్రామంలో పదుల సంఖ్యలో బెల్ట్ దుకాణాలు ఉన్నా అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. పట్టణ ప్రాంతాల్లో ప్రతీ 10 బడ్డీ దుకాణాల్లో 6 షాపుల్లో మద్యం విక్రయాలు జరుగుతున్నాయి. క్వార్టర్ బాటిల్ పై రూ.30 నుంచి రూ.50 అదనంగా వసూలు చేస్తున్నారు. అన్ని రకాల బ్రాండ్లు బెల్ట్ షాపుల్లో లభిస్తున్నాయి. ఇతర రాష్ట్రాలకు చెందిన మద్యం సైతం అందుబాటులో ఉంటుంది. దీనిపై అధికారులు తనిఖీలు నిర్వహించకపోవడంతో బెల్ట్ షాపుల్లో అక్రమ మద్యం అమ్మకాలు యథేచ్ఛగా జరిగిపోతున్నాయి. ప్రభుత్వ దుకాణాల్లో ఉదయం 11 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు విక్రయాలు జరుగుతుండగా బెల్ట్ షాపుల్లో మాత్రం 24 గంటలూ మద్యం అందుబాటులో ఉంటుంది. పైగా ఇప్పుడు ఎన్నికల కమిషన్ నిబంధన ఉండటంతో ప్రభుత్వ దుకాణాలను ఇచ్చిన సమయానికంటే ముందుగానే మూసివేస్తున్నారు. దీంతో బెల్ట్ షాపుల్లో నిత్యం మద్యం అందుబాటులో ఉంటుంది.

CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS @ RESPONSE — Translating Dreams into Reality — CIN No.L85110KA1987PLC008699

కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్
డి.నెం.4-1-1, గాయత్రి ప్లాజా, మొదటి అంతస్తు,
కొలిటిపాడు మెయిన్ రోడ్, గుంటూరు-522007.
ఫోన్: 0863-2333064, సెల్: 7625079146,
ఇ-మెయిల్: guntur@canfinhomes.com

స్వాధీనత ప్రకటన (రూల్ 8(1)) (స్థిరాస్తికొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని క్రింద **కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారునకు సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ సదరు నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొనబడిన బకాయి **రూ.28,90,237/- (అక్షరాల ఇరవై ఎనిమిది లక్షల తొంభై వేల రెండు వందల ముప్పై ఏడు రూపాయలు మాత్రమే)** మరియు తిరిగి చెల్లించే వరకు వడ్డీతో సహా నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసిన **ఋణగ్రహీత: శ్రీమతి కూకట్ల కళ్యాణి, భర్త: గొడుగుల మదన్ కుమార్** మరియు **సహ-ఋణగ్రహీత: శ్రీ గొడుగుల మదన్ కుమార్, తండ్రి: మురళీ** గార్లను కోరుతూ **తేది.01.02.2024**న **డిమాండ్ నోటీసు** జారీచేశారు.

ఋణగ్రహీతలు సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 8తో కలిపి చదువుకొనవలసిన సదరు యాక్ట్ యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు **తేది.10.04.2024**న దిగువ వివరించిన ఆస్తిని **స్వాధీనత** తీసుకొన్నారు.

ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించవలెను.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైన **రూ.28,90,237/- (అక్షరాల ఇరవై ఎనిమిది లక్షల తొంభై వేల రెండు వందల ముప్పై ఏడు రూపాయలు మాత్రమే)** మరియు వడ్డీ **కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

స్థిరాస్తి వివరములు

గుంటూరు జిల్లా, తెనాలి సబ్ డిస్ట్రిక్ట్, కట్టేవరం గ్రామ పంచాయితీ, డి.నెం.321/4, డోర్ నెం.7-6లో ఉన్న 192.5 చ.గ. లేదా 161.7 చ.మీ.ల భూమి మరియు అందు గల ఆర్‌సిసి నివాసం భవనము యావత్తు ఆస్తినకు **హద్దులు: తూర్పు:** తోట నాగభూషణం మరియు ఇతరుల ఆస్తి, **దక్షిణం:** గల్లీ బజార్, **పడమర:** బజార్, **ఉత్తరం:** గ్రామ కంఠం.

తేది : 12.04.2024 — **సం/- అధీకృత అధికారి**
ప్రదేశం : గుంటూరు — **కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్**

అర్చకుల వేషంలో పోలీసు విధులు

- **కాశీ విశ్వనాథ ఆలయంలో ట్రయల్ రన్**
- **యోగి సర్కార్ వింత నిర్ణయంపై సర్వత్రా విమర్శలు**

వారణాసి : ఉత్తర్‌ప్రదేశ్‌లోని వారణాసి కాశీవిశ్వనాథ ఆలయంలో విధులు నిర్వహించే పోలీసులు అర్చకుల మాదిరిగానే ధోతి, కుర్తా ధరించి, నుదుట తిలకం దిద్దుకుని విధులు నిర్వహిస్తున్నారు. యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు వారణాసిలో పోలీసులు ఈ విధమైన వేషధారణతో విధుల్లో పాల్గొంటున్నారు. ఈ విషయంపై వారణాసి పోలీస్ కమిషనర్ మోహిత్ అగర్వాల్ మాట్లాడుతూ ఆలయం వద్ద విధులు నిర్వహించే పోలీసులకు ఇటీవల కమ్యూనికేషన్ నైపుణ్యాలపై మూడు రోజుల సమగ్ర శిక్షణా కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. ట్రయల్‌రన్‌లో భాగంగా 15 రోజుల పాటు పోలీసులు ధోతి, కుర్తా ధరించి ఆలయం వద్ద విధుల్లో పాల్గొంటారని తెలిపారు. ఆ తరువాత సమీక్ష నిర్వహించి, దీనిపై తుది నిర్ణయం తీసుకుంటామని అగర్వాల్ తెలిపారు. నో టచ్ విధానాన్ని కూడా అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ విధానంలో భక్తులను పోలీసులు నేరుగా తాకకుండా తాళ్లతో భక్తులను నియంత్రిస్తుంటారు.

అర్చకుల వేషంలో పోలీసులు

ఏ పోలీస్ మాన్యువల్ ప్రకారం ఇలా చేస్తున్నారు : అఖిలేష్‌యాదవ్

పోలీసులు అర్చకుల వేషధారణ చేసుకోవడం, నుదుటిపై తిలకం ధరించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై ఎస్‌పి నాయకులు, మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ స్పందిస్తూ 'పోలీసులు అర్చకుల దుస్తులు ధరించడం ఏ పోలీస్ మాన్యువల్ ప్రకారం సరైనది?' అని ప్రశ్నించారు. ఇలాంటి ఆదేశాలు ఇచ్చేవారిని తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి చర్యలు 'ఖండించాల్సినవి' అని పేర్కొన్నారు. ఎవరైనా మోసగాళ్లు దీనిని వినియోగించుకుని అమాయక ప్రజల్ని లూటీ చేస్తే యుపి ప్రభుత్వం, అధికారులు ఏం సమాధానం చెబుతారని అఖిలేష్ ప్రశ్నించారు.కాశీ విశ్వనాథ ఆలయంలో పోలీసులు అర్చకుల వేషధారణలో విధుల నిర్వహించడం ఇదే మొదటిసారి కాదు. 2018లోనూ దీనిని ప్రయోగాత్మకంగా పరిశీలించినా, కొన్ని కారణాలతో నిలిపివేశారు. దాదాపు 800 మంది పోలీసులు వివిధ షిప్టుల్లో విధులు నిర్వహిస్తుంటారు.

Union Bank of India (ఆంధ్రా Andhra కార్పొరేషన్ Corporation)

బెంజ్‌సర్కిల్ బ్రాంచ్,
సితార టవర్స్, ఎన్‌సివియన్ కాలనీ, బెంజ్‌సర్కిల్,
విజయవాడ-520010, సెల్ నెం.9326716091
Email:ubin0816904@unionbankofindia.bank

ఇ-వేలం ప్రకటన

**సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం ఆస్తుల అమ్మకపు ప్రకటన, స్థిరాస్తుల అమ్మకమునకు సంబంధించి సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్